పద 509

అంటరానివారెవరు?

గ్రంథకర్త, Ac 3854

జాలారంగస్వామి

"అంటరాదనుట-అమానుషము"

మాలశుద్ధి అంటరానివారెవరు? అనుగ్రంథములు
గ్రంథకర్త పేర కంబాలచెర్వుపేట రాజమండ్రి అని
వ్రాసిన బడయగలరు

ఓమ్.

అంటరాని వారెవరు?



గ్రంథకర్త

జాలా రంగస్వామి.

మొదటికూర్పు 1000

1930

రిజిష్టరుబడ్డ]

[వెల 0—2—0

రాజమహేంద్రవరమున
దువ్వూరి సాంబమూర్తిగారిచే
ఈశ్వరాముద్రాక్షరశాలయందు
ముద్రింపబడియె

23575

ఈగ్రంథమును స్వయముగావిని నన్నాశీర్వదించుచు, దీనికివలయు అచ్చుఖర్చులను దయతో నొసంగిన యీదిగువ మహనీయులకు నేను మిక్కిలి కృతజ్ఞతచెల్లించుచున్నాడను.

1	శ్రీయుత	అరవ తిరుపతిరాయుడుగారు	రాజమండ్రి
2	,,	ముత్తంగి జగ్గారావుగారు	రాజమండ్రి
3	,,	గుజ్జు వెంకటాద్రివుగారు	రాజమండ్రి
4	,,	సాకా పల్లయ్యపంతులుగారు	వేడంగి
5	,,	కుసుమ శ్యామసుందరంగారు	వేడంగి
6	,,	గునుపూడి భీమన్నగారు	వేడంగి
7	,,	నాగిపెల్లి నాగయ్యగారు	మారుటేరు
8	,,	మట్టా నాగూరుగారు	మారుటేరు
9	,,	సాకా పల్లయ్యగారు	మారుటేరు
10	,,	మట్టానందియ్యగారు	మారుటేరు
11	,,	కోరము భీమయ్యగారు	మారుటేరు

తొలి పలుకు

ఈచిన్నపుస్తకమును అగ్రిజాతిసోదరుల హస్తములలో కడముట్ట పదింతురన్న యాశతో సమర్పించుకొనుచున్నాను. మాలో లోపములు లేకపోలేదు. వాటిని సంవరించుటలో మేమసడ్డ వహించుటలేదని మనవి చేయుచున్నాను. మాజాతిని సంస్కరించి, చేయూతయొసగి యుద్ధరించు భారము మీదని మాత్రము మనవి. మాలో జేరుడని మహమ్మదీయులు మాలో జేరుడని క్రైస్తవులు మమ్మెన్నొందరపెట్టి తమలో కలుపుకొనుచున్నారు. "స్వధర్మేనిధనం శ్రేయం"అను గీతావాక్యమును మేము విస్మరింపలేదు. కాని మానవధర్మమనగు ఆశమమ్మె పరమతముల కీడ్చుచున్నది. దేశములో ఐక్యత అత్యావసరమగు సమయమింతకన్న వేరొకటుండదని మీకు నేను చెప్పనక్కరలేదు మాకష్టముల నున్నవి యున్నట్లుగానే చెప్పకొంటిని అలిం చిపాలించుభారము మీది లోపముల నెరింగించినచో రెండవ కూర్పున తప్పక సవరించుకొందును.

రాజమండ్రి
13—6—30 }

విధేయుడు
జాగా రంగస్వామి.

జయ్ ఆదిహిందూమాతకు జయ్.

అంటరానివారెవరు?

బొబ్బిలి పాట వరుస.

రాఘురామ శ్రీరామా రామ రామారఘు రామ
ఆలసింపక మేలుకొనండి ఆంధ్రులు మీరైతే
బానిసలై యీదేశములోన బ్రతికెద రెన్నాళ్ళు
పరాపాలనాచే యీప్రజలు పాడైయున్నారు
పాలకడలివంటీరాజ్యము బానిసమైనాది
పరువులేద పౌరుషములేద ఓభారతీయులార
పాడిపంటలకు ప్రసిద్ధిజెందిన భరతదేశమండి
కలిమిచేత యీదేశమెల్ల ప్రఖ్యాతిగాంచెనండి
తల్లిదేశమున తరగనిపంట తక్కువలేదండి
కుడువకూటికి కట్టగుడ్డకు కొదవేలేదండి
పండినపంటలు పరదేశానికి పంపుచున్నారా
పరదేశములో ప్రజలందరినీ పెంచుచున్నారా
పూర్వకాలమున జనులకు ధాన్యముపుట్లకొలదియుండె
ధాన్యాదుల కిపుడెక్కడజూచిన ధరలుహెచ్చెనయ్యా
యిప్పుడురాజ్యములోపల మీరు వెక్కడజూడండి
కరువుకాటకములెల్ల ప్రజలను కష్టపెట్టుచుండె
విదేశవస్త్రము మానటకన్న వేరువిధములేదు
కోట్లకొలది ధనమిచ్చినగుడ్డకు కూలిపోతమండి

స్వరాజ్యసాధన చేయండయ్య సమయమువచ్చింది
కద్దరుకట్టినగాని జనులకు కరువుతీరిపోదు
దీనులవంక చూచుచున్నది దేశమాతనుండి
అంటుదోషము వల్ల అడలెడు ఆదిభారతండి

ప్రస్తుతమాలమాదిగల స్థితి

మన దేశస్థులు మాలమాదిగల మరచిపోయినారా
అయ్యయ్యో యిదిఘోరముకాదాఅన్యాయముకాదా
ఏడుకోట్ల మామాలలదండు ఏమైపోయాము
కొంచమైన మీరాలోచించరు మంచితనముతోను
కూడుగుడ్డలేకను మాలలెల్ల కూలుచున్నారె
అన్నమోరామచంద్రాయంచు అడలుచున్నారె
మా మొఱ్ఱలనాలించెడివారు మాయమైనారె
మనుష్యులమన్న సంగతికూడా మరచిపోయినారె
ధర్మధర్మములు దేశములోన ధ్వంసంబైనాయి
స్వార్థపరత్వము జగతిలోపల స్థావరమైనాది
జాతిభేదముల బెట్టి మమ్ముల జంపుచున్నారె
ఏశాస్త్రములో పంచములంటూ యేర్పడియున్నాది?
కుక్కలకన్న తక్కువంచు మము వెక్కిరించుతారె
చక్కనిపంటలు పండిస్తేను చల్లగనుంటారె
వీటినన్నిటిని ముట్టినవారికి వెగటులేదండి

మమ్ములముట్టగ మాత్రమువారికి వెగటుపుట్టునండి
మాలవాడలకువచ్చి మాతోడ మాటలాడుతారు
మీయిళ్ళకు మేమొస్తామంటె మిక్కిలి చేస్తారు
నలువురునడిచేదారిని మమ్ములనడువనీయరండి
మేము చేసిన పాపమేమిటో మాకు చెప్పరండి
మనువు చెప్పినగ్రంథము లోను మాకే లేదండి
అంటరానివాళ్ళంటే మమ్ముల అన్యాయమునుండి
కుష్టురోగులకు మాత్రమె ముందుకులము లేదటండి
అంటరాదని అందురు వారిని అందుకుసుమ్మండి
ఋష్యులకంటే ముందటివారు అనార్యులేనండి
చరిత్రలెల్ల చెప్పుచున్నవి చక్కగ వినరండి
పూర్వము రాజ్యాలేలిన వీరపురుషులు మావారు
దండిగ సైన్యము గూర్చుక ఆర్యులు దాడిసల్పిరండి
దాడిసల్పుకొని రాజ్యంబంత దండుకపోయేరు
మారాజ్యము దీసుక మమ్ములను మలలకు దరిమేరు
తిరిగివచ్చి సేవించినవారిని తిట్టికొట్టినారు
గుడ్డితనములో మెల్లకన్నులు కుదిరినవన్నట్లు
కొట్టినగాని తిట్టినగాని కూరిమిచేసేరు
వృత్తులుకొన్ని కల్పనజేసి వొప్పగించినారు
సేవకులంచును పేర్లనుబెట్టి సాగదీసినారు
వర్ణభేదములు పెట్టిమమ్ముల వంచివేసినారు

బానిసవృత్తులచేత మమ్ముల బాధలుపెట్టేరు
వృత్తిబేధములపెట్టిమమ్ముల వేరుపర్చినారు
కళ్లతోచూసినపాపంబంచు కఠినముజూపేరు
ఊరికామడ దూరములోన వుంచగనెంచేరు
మాటలాడిన పాపంబంచు మానివేసినారు
అడుగుజాడలేతొక్కినవారికి అంటేఅన్నాగు
అంట రావని ముట్టరాదని అన్నారండయ్య
ఆర్యులయటే అప్పటినుండి అడుగునబడ్డాము
అంటరానివారనెడిపేరునే అప్పుడె పెట్టేరు
చెప్పరాని చెండాలురుమీరని చెప్పినారుమాకు

పూర్వోన్నతస్థితి

ఆదినిమాగతి యెట్లులుండెనో అలోచించేరా
ఆర్యులకెల్ల అండగనుండిరి ఆదిమాంద్రులండి
హిందూశాస్త్రములన్నీ పైకియిక్కనై ననుతీసి
పఠించుడీ ఓమాన్యులార యోపరమభక్తులార
పురాణాలలోనుండే వీరపురుషులుమావారు
అగ్నిజాతులు వీరికియింకా మొక్కుచునున్నారు
వశిష్టవాల్మీకాదికవులు మావంశమువారండి
వేదవ్యాసుడు పరాశరుడు మావారేసుమ్మండి
హనుమంతా సుగ్రీవులు మాకు అన్నదమ్ములండి

అంగదవాలికన్నమసిడు ఆసీవీరులండి
రోహిదాసుడు చోకామేళుడు తిరుప్పాణాళ్వారు
కనకదివాకర నందుడు గుహుడు కలిగిరిమాలోన
అనేకమందిభక్తులుమాలో అవతరించినారె
అందరుమాలో గతించినారని అడుగునబెట్టెరా?
వీరమాతలు యెందరో మాలో ఉద్భవించలేదా
వాసికెక్కిన పాతివ్రత్యము పాటించగలేదా
అరుంధతి మాకులమునకెల్ల ఆడపడుచుకాదా
శబరికన్యమాతంగులు వికడీ మాకులస్త్రీలండి
ఆదిమురళిహేలావతిరేణుక అంజనగోసంగి
జగమాలెత సారంగి కర్కటక జాబాలిదేవి
ఇట్టివీరమాతలు మాలోన యెక్కువగానుంట
ఆదిపురాణముతీస్తేమీకు అంతావిశదంబు

విచారణ

ఇట్టిమహామహులు పుట్టినజాతిని యెడగలుంచెనారె
కడుహీనులుగాజేసి మమ్ముల కడనుబెట్టినారె
చేసినపాపంబేమిటో మాకు చెప్పండికనైన
అంటరాని తనమెట్లువచ్చెనో ఆలకించుతాము
మేముచేసిన అపకారంబు మాకుదెల్పుడయ్య
మేముచేసిన నేరంబేమొ మాకుదెల్పుడయ్య

మేముచేసిన అన్యాయంబు మాకు దెల్పుడయ్యా
జంతుజాలములకెంతో సుఖము జగతిలో గలదయ్యా
అంతకంటెను అధములరీతిగ అడుగుననుంచేరు
పంచములందు ఎంచుట మీకు పాడిగాదుసుండి
ధర్మరాజ్యమును పాడుజేసుకొని దాసులుగాకండి
సోదరత్వము జూపుటలోనె సుఖమున్నాదండి
బానిసకూటికి మొన్నాళ్ళిక బాధలుపడుటండి
దానధర్మములు జంపినారయా దీనదయాపరులు
దాస్యపుకూటికిలో బడిపోయిరి దానధర్మపరులు
మాలలసేవను మరచినారయా మానవులే జూడ
మాటిమాటికి దిట్టుటకొట్టుట మర్యాదగునయ్యా
అవసరముంటే అంటుకొందురా అందరుమమ్ములను
కల్లప్రేమను జూపిమమ్ముల కౌగిలింతురయ్యా
ఏడాదిమా సేవనుపొంది మొడగలుంతురయ్యా
కూడాగుడ్డా లేకమమ్ముల కూల్చుచుందురయ్యా
కొంపలకైన అప్పులు కాంచి కొట్టుకులాగుదురు
కడకు కొంపలేకుండగ మమ్ము కడనేబెట్టెరు
గడుసుకష్టములు దీసుకొన్నపుడు కన్పడదే అంటు
పదిలముగా మాధనమొసంగినను, పాటించరె అంటు
ఏనాడెరుకలకన్న మమ్ముల మొడగలించుతారు

నోటికిరాని బూతులతో మమ్మేటికితిట్టెరు
పందులనక్కెడు యెరుకలకన్న పాపాత్ములమయ్యా
గొడ్లనుగోసి చంపుకతినెడు కటికివారమయ్యా
చెంచులంబాడీకన్న మమ్ముల కించపరచినారు
కుష్టురోగులకన్న మమ్ముల కూళల మన్నారు
నోరుగల్గినవారికి మంచిదారిజూపుతారె
నోరులేనిమావారికి అడవిదారిజూపినారె
మమ్మిట్టుజేయు మాకర్మంబా మాకు తెలియదయ్యా
ఇతరజాతిలో యిట్టిబేధములు ఎందునలేవయ్యా
ఎల్లపనిముట్లవలె మమ్ములను మెంచుకొందురయ్యా
ఏమీపనిలేనప్పుడు మమ్ముల వెడగలుంతురయ్యా
దాస్యపురాసులు దంపుటలోను దప్పులేదటయ్యా
కాటికియింటికి కావలియున్న కాన్పడదేయంటు
కాయకూరలు తెచ్చియిచ్చిన కావాలంటారు
పాలనుపండ్లను ప్రేమతోనివ్వగ పట్టుకుపోతారు
ఉప్పునిప్పును ముట్టగమమ్ము తప్పనిమెంచెరు
నీటికగాలికి అంటేయంచు నీల్గుచునుండేరు
వంటకుపంటికి చెఱకులనివ్వగ వప్పుకొందురయ్యా
వాదబేధములు బెట్టిమమ్ముల వంచనజేసేరు
వీధులందునడువంగమాకును వీలేలేదండు!
ధర్మమార్గమున బోయినమాకు దారేలేదండు!

జన్మహక్కులు రావని భక్తులు చెప్పుచునున్నారు
మాలమాదిగన భేదము నింక మంటగలుపరయ్యా
మత భేదంబులు దీసివేసి యొకమార్గముగ నరయ్యా
దేశములోన ఐకమత్యము దెచ్చుకొనేవరకు
రాదుస్వరాజ్యము సిక్కముగాను గాదు రాదు రాదు
తోడిమానవుల మయిన మమ్ముల త్రోయజెల్లునయ్యా
యింతకంటెను పాపము వేరు యొందున లేదయ్యా
మాయొక్క కష్టంబున దినుచు మమ్ముజంపుతారె
అంటుకొన్న మాత్రాన మీరలు అడలుచునుండేరా
కల్లుమానుడని బోధలెన్నొ యో కడుప్రీతిగ జేసి
కల్లుపాటలే బాడుచు డబ్బు కొల్లగదీసేరు
కల్లుపాకలే మా చేరువనే కట్టియుంచినారు
గొడ్లకవేళా బెట్టి పన్నులు కొల్లగదీసేరు
మాయచేతనే మాదుకలిమిని మరుగుగ దీసేరు
పైకిమాత్రమే కల్లుచెడ్డదని బోధన జేస్తారు
సర్వజనులును అన్నదమ్ముల సభలలో చాటేరు
ముట్టబోయిన ముట్టుకొనగనూ మూల్గుచునుండేరు
దయ్యమువలె జూచుట మీకు ధర్మంబగునయ్యా
త్రాచుపాములవలె జూడగ మీకు తగునా చెప్పండి
కయ్యమాడుట దేశములోన గొప్పతనము కాదు
గాంధిబోధను ఆమోదించి కరుణజూపరయ్యా

బానిసలంచు బిలువగ మీరే బానిసలైనారు
మాతృపూజలను మానకుడయ్యా మంచిమాటకాదు
భూమియంతయు మాదేననకు బుద్ధిమానరయ్యా
మేముదక్క మీకెవ్వరు దిక్కని మిడిసిపడకుడయ్యా
పుట్టినదాదిగ పుడమిలోపల ప్రేమతోడ లేము
దాసులమై మీ సేవజేసిన దలపరె మాగోడు
ప్రేమతోడను మేలు జేతుము ప్రాణమిత్తుమయ్యా
కడుపులోన పసిపాపలుగాని కదలకున్న బాబు
మాలకు నీరు మంత్రము చేసి మందుగాను నిచ్చు
చూపుదోషములు చేతను యీపసిపాపల రోగము న
మాలలు వేసెను తోలుజందెము మరచిపోయినారు
ఎందుకు కాళ్ళుమండకుండగ యెంత ప్రేమతోడ
గొప్పగొప్పజోళ్లను జేసి మీకొప్పగించునయ్యా
పసిపాపలకు బాలగ్రహము పట్టియున్న బాబు
మాలరక్ష రేకునుయిచ్చి మాన్పివేయునండి
మాటిమాటికిని వీధివీధిని చాటను మావాడు
జమాబంధులను జేర్చిమేలును జేయును మావారు
పాడుపడిన యీభూములన్నియు బాగుచేయునండి
మేడమిద్దెలు గట్టి మీకు మేలు చేయునండి
కూడుగుడ్డకు లోటు జెందిన కూర్మితప్పదండి
అండగాను మీకందుకు యెప్పుడే దండుమాత్రినండి

ఏడుకోట్ల యీదండును మీరు యెక్కడవుంచారో
ఇంచుకైన ఆలోచనచేయుము యికనైన మీరు
ఆలిపిల్లలతో కూలికిపత్తురు మాలలుచూడండి
కూడులేకున్నను బాబుకూలిచేయునండి
తట్టలుబుట్టలు చాపలు మేము తయారుచేమాలి
కాయలుపండ్లు కర్రలుమేము కానుకలివ్వాలి
ఆవిమాంసాల రక్తమునంత ఆరగించమీరు
దాహమేమియు దీరలేదయా తనివి తీరలేద
అంటుకురూపము బెచ్చటున్నదో అసలుచెప్పరయ్యా
మతమునునది యెట్లువచ్చెను మాకుజెప్పరయ్యా
అప్పాలంచును మావులుమాకు ఒప్పగింతురయ్యా
ఏటికెల్లను వడ్డిబెంచి యేడిపింతురయ్యా
కూటికిలేక మాయదేశమున కులముమరచిపోయి
మాదుయిండ్లలో భిక్షకులుగ చెనుకపోతారు
అంటుముట్లు అసలుండవు బాబు ఆసమయములోన
అన్నదమ్ములమంచునువారు ఆశనుబెట్టిరు
జంగమవేషము వేసుక డబ్బుచల్లగదీసేరు
మల్లికిర్చుల పేర్లనుబెట్టిక మాయబుచ్చుతారు
చెంచులమంచు డబ్బునులాగి చేసువుదురోబాబు
అంటమనుచు యెగిరెగిరిపడుదురు ఆలోచించండి
మాయసరకులెంతేని ప్రేమతో మాకునిస్తురండి

మాదుకండ్లలోదుమ్మిడిమమ్ము మాయచేతురండి
ఇత్తడికి బంగారముగిల్టిడి ఏడిపింతురయ్యా
అరువుపరకులనిచ్చి వడ్డీని అధికముచెస్తారు
గాంధిబోధలు నమ్మినవారికి గలదుముక్తి గలదు
దీపముండగ మేలుకొనండి తీకులాకమీరు
దేవాలయమున కంటులేద తెలిసికోనుడుబాబు
సంతలుసత్రములందు అంటునుచంపివేకురండి
పగలురాత్రిఒకరీతిగనే పాటుబడుదుమండి
ఎక్కడజూచిన మాదండెల్ల నిండియుండెనండి
దేశసేవను జేయునట్టి కడుకీనులమోతయండి
లంజితుండలకు పెడుదురుబాబు సంచమురెన్నైన
కష్టజీవులమైయున్నాము కాసరుబాబయ్యా
అంగడిబెట్టి అమ్మెదమంటె అమ్మనీరురండి
అంగడిబెట్టిఅమ్మినబాబు తకీలివ్వాలి
భరించలేము బాధనుమేము భారతీయులార
చదువుకొన్నము మీరలెమేము చక్కగచూడండి
మాంసముతినట మానినారమో ముట్టకమమ్మయ్యా
జీవహింసను మాని తెమిలో కేర్పకమమ్మయ్యా
పాడుదురాచారంబులు మేము పారద్రోలినాము
జాతిభేదములన్నియు మాలో మేము దంచివేసినాము
మీవలెనే దేశాభిమానము మాకువున్నదయ్యా

మీకుమాకును జన్మభూమియిది మరచుటేలనయ్యా
ధీరులువీరులు ఇప్పుడెమాలో దండ్లుకొలదికలరు
మూలమూర్తులను బడియున్నారు మేలుకొలుపరయ్యా
జన్మహక్కులకు మనుష్యులగూట జేర్చుకొనండయ్యా
పెరవారముగా మేము మీప్రియమిత్రులమయ్యా
స్వరాజ్యసాధన చేయు మాకుసాహసంబుగలదు
మాతృదేవతారాధనమ్ము మాచేతనగునుసుండి
వీరశివాజసైన్యములో మావీరులండి
ఆ టుద్యోగమును మానియతడు మమ్మాదరించెనండి
స్వరాజ్యమంటూ తోడిసోదరులు సకలబాదపడుతుంటె
అదిమాంధ్రులు వెనక బోరుతాము వలబోవుపొంటె
యోధులొక్కరెకాదు మాలో యోగులు గలరండి
తెజరిల్లె శ్రీరంగమునందున తిరుప్పణాళ్వారు
తిట్టికొట్టిమూర్ఛిల్లచేసినా తిరిగికొట్టలేదు
రంగారంగారంగాయంటు రంగనిపూజించె
అగ్రిజాతి వైష్ణవులందరు అతనిమొక్కిరండి
చిదంబరంబున నందుని చోద్యము చూడరెవ్వరండి
విశ్వామిత్రుని పశుజలమును రావిఫలము చెసినయట్టి
వశిష్టమహర్షి ధర్మపత్ని మా వంశపుపడుచెనండి
పశువులతిండుకు వీరికెక్కడిది పాపభీతియనకండి
పాపభీతితో రామజంపిన వాల్మీకిదియే కులమండి

ఆదరించిదయజూపండీ మా ఆదిమాంధ్రులకును
అప్పుడుచెప్పుడు ఆదిమాంధ్రుల అలసదనముమీరు
ఏడుకోట్లదండొక్కభాగమై ఎడగలుండిపోతె
బలమెక్కడిదీ హిందూజాతికి పౌరుషమెక్కడిది
హిందూదేశములోపల జనులుఏకముకాకుంటె
సంపాదింపగ జన్మహక్కుమరి శక్యముకాదండి
తిప్పుడీ మరియొక్కసారి విదేశచరిత్రలను
రండిరండిమము జేర్చుకొనండి రయమునమీరండి
రంగస్వామిమొరనాలంచనిచో రాదుస్వరాజ్యంబు

త్రాగుడువారిస్థితి

"భజనచేసేవిధము దెలియండి వరుస"

ప॥ కల్లుమానేవిధము దెలియండి జనులార కల్లు జబ్బులకు
ప్రఖ్యాతిబడెనండి.

అ॥ ప॥ కల్లుమానేవిధము తెలియక కాయమెల్లను పాడు
చేసుక మానధనమును మంటకలిపి మంచిబుద్ధిని మర
చిపోతిరి ॥క॥

1 కల్లుకంటితో నలుసువంటిది జనులందరకు అదిగొప్ప
కా రోగమును దెచ్చేది
నాడులెల్లనశింపజేయును నరకము ప్రాప్తింపజేయును
వాతక్షయరోగములు దెచ్చును పుప్పిరికి బంగమును
దెచ్చును ॥క॥

2 కాయపంటిశరీర మెల్లయును కరగించి స్థూలకాయునిగ
మార్పించితీరును
గాయములచె భారజేయును గానపడని రోగమిచ్చును
కండ్లను కప్పించివేయును దండగపు కలహములు
దెచ్చును ॥క॥

3 గురకగుండెలు ఉబ్బజేయును కార్జమును తునుకలుజేసి
కీళ్లజ్వరమువచ్చును

పైత్యవాతముచెతజనులు బాధపడుచునందు రెప్పడుపడి
శము తలనొప్పిచెలెను పొట్లపెట్టితీరించు మద్యము ॥క॥

4 వేనవేలుగడించు పీకలను యీకల్లు దొంగపీరులనుగా
జేసితీరును
నేరములను తెచ్చిపెట్టి కోర్టులందున ఈడిపించి హాయి
గ చెరసాలసుఖము అనుభవించగ జేసితీరును ॥క॥

5 అప్పులను జేయించితీరును ఆవెనుకొంపలు తప్పకను
తాకట్టుబెట్టును
చిప్పమంత జేతవచ్చును చింపపాతలు పైకి వచ్చును
పంచలందు పరుండవలయును పగపునంతను పాడు
జేయును ॥క॥

6 పిల్లజెల్లలనేడిపించెను పప్పికల్లుకొండ్లమున మెడపస్తు
దీయును
గిన్నెచెంబులనమ్మకొనును గుడ్డలెల్ల తాకట్టుబెట్టును
కల్లుకొరకై ఇల్లువల్లు కొన్నగా నర్పించవలెను

7 కడుగుడ్డకు ఏడిపించెను యీపాడుకల్లు గంజిలేకను
మాడ్చుచుంగును
క్షీణబలులై నప్పటికిని పీనులవలె జేసితీరును రక్తమాం
సములెల్లపిండుకనక్కి లేకను కీయుకల్లు ॥క॥

8 కూలిచెసికూడజేసేము కొల్లగను డబ్బుకల్లుకిచ్చి కూలి
పోయాము

తాతతల్లిదండ్రులాస్తి తాటికల్లున కప్పగించి తినుటకై
న తిండిలేక ఉండగా పం చైన ఉండదు ॥క॥

9 కల్లుత్రాగెడువారియిల్లెల్ల యీపాడుకల్లు వల్లకాడుగ
జేయుచుండెల్ల ॥
శుభ్రమనునదియెరుగనీయదు సౌఖ్యమనునది పోం
దనీయదుమడ్డిమృగములరీతిగానే మార్చివేయునుపాడు
మద్యముక॥

10 కాకలకు కడుశ్రేష్టమంటారు కానరు మొదటకష్టమే
టో వెనుకజూ సేరు
చల్లపెరుగుపాలు త్రాగగ చక్కగానే చలవజేయును
అంతకంటెను వైద్యశాలలు అధికముగ దేశమునయం
డెను ॥క॥

11 తమ్ములాటకు తల్లి తల్లండి సలవంపులకు యిడితగినదను
చును చెప్పవచ్చండి
పదుగురిలో పరువెల్లదీయును ప్రాణములనుబాయజే
యును వెనుకచెరసాలకును బంపును విజ్ఞవీగుట నధిక
మగును ॥క॥

కీర్తన

1 వొద్దురా మనకొద్దురా యీపాడుమధ్య మొద్దురా
శుద్ధమొద్దుగజేసి నిన్నథి మందబుద్ధిగ జేయురా ॥వొ॥

2 ఎందరెందరో త్రాగి నీనిని పందలై చెడిపోయెరా
వందలాదిగ ధనముకీనికి వప్పగించినారురా ॥వొ॥

3 లక్షాధికారులెల్లబిక్షమెత్తుకపోయెరా, కోట్లకొల దిష్టే
ట్లునమ్మి కోర్టుపాలై పోయెరా ॥వొ॥

4 కలహములకు కన్నతల్లిది కల్లు మానివేయురా, పాపము
లకు పుచ్చపాదిది పాపుకల్లుమానరా ॥వొ॥

5 రంకుబొంకుల కిల్లకల్లు రాజబాటైపోయెరా కన్నములు
వేయించికల్లు కైదునకు పంపించురా ॥వొ॥

6 అరువుచెసి మరువకుండా కరువుతీరం త్రాగురా
పరస్త్రీలనుచెరనుబెట్టి పాపములను జేయురా ॥వొ॥

7 మాంసము పొగచుట్టదీని మహి మనలన భుజించురా
వాతమునబడినరలుచుండు వొక్కసారిచూడరా॥వొ

8 అల్పబుద్ధిగ జేయురా అర్ధాయునిగనే జేయురా
చిత్తమెల్లకృషింపజేసి భిక్షమెత్తగ జేయురా ॥వా॥

9 జారచోరుల జేయురా జగమంతగుడ్డిగ జేయురా
మంచిచెడ్డలవీడిదీసికి మానప్రాణమొసంగురా ॥వా॥

10 ఆలిబిడ్డలగోలరా ఆవెనుకపంచల జెరురా
చాలుచాలునీయిల్లువల్లకాడుగానేచెయురా ॥వా॥

ఈశ్వరప్రెస్, రాజమండ్రి —1930

23575 Ac 3854